నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 29 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 29, 2023 | VIKARABAD | పేజీలు : 12 PAGES



ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న బిచ్చాల్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు

# మేమంతా బీఆర్‌ఎస్ వెంటే..

## కాంగ్రెస్, బీజేపీలను వీడి కారెక్కుతున్న నేతలు

**కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన బిచ్చాల్, గుండుమాల్ ప్రతిపక్షాల నేతలు**

**ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్‌రెడ్డి సమక్షంలోనూ భారీగా చేరికలు**

అభివృద్ధి, సంక్షేమం కోసం తామంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటామని బీఆర్‌ఎస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా గులాబీ పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం దౌల్తాబాద్ మండలంలోని బిచ్చాల్ గ్రామానికి చెందిన 120 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గుండుమాల్ మండలం నుంచి 300మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, రోహిత్‌రెడ్డి సమక్షంలోనూ వందలమంది ప్రతిపక్షాల నేతలు గులాబీ పార్టీలో చేరారు. -న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

8



నవాబుపేట మండలంలో ఓటర్లతో డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



కోట్‌పల్లి : కరీంపూర్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

# ప్రచార జోష్

## ఊరూరా హోరెత్తుతున్న బీఆర్‌ఎస్ ప్రచారం

**అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకెళ్తున్న అభ్యర్థులు**

**మరోసారి ఆశీర్వదిస్తే అండగా ఉంటామని ప్రజలకు భరోసా**

**అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు**

ఎన్నికల ప్రచారంలో గులాబీ దండు కదం తొక్కుతున్నది. అభ్యర్థుల తరఫున బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి గెలిపించాలని కోరుతున్నారు. శనివారం కోట్‌పల్లి మండలంలోని మల్‌శేట్‌పల్లితండా, కంకణాలపల్లి, కరీంపూర్, నాసన్‌పల్లి, నాసన్‌పల్లి తండా, మోత్కుపల్లి, మద్గుల్ తండా, బార్వాద్‌తండా గ్రామాల్లో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ జోరుగా ప్రచారం నిర్వహించారు. నవాబుపేట మండలంలోని కొజ్జవనంపల్లి, కద్చర్ల, మీనాపల్లి కలాన్, అర్కతల, యావపూర్ గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ముమ్మరంగా ప్రచారం చేశారు. తాండూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పాదయాత్ర చేశారు. పరిగి పట్టణంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

-న్యూస్ నెట్‌వర్క్, అక్టోబర్ 28(నమస్తే తెలంగాణ)

లోపలి పేజీల్లో..



పరిగిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

# అవాస్తవాలు.. వక్రీకరణలు..

**ఆద్యంతం అర్థంలేని ఆరోపణలతో సాగిన కాంగ్రెస్ బస్సు యాత్ర**

**కర్ణాటకలో 5 గంటలే కరెంట్ సరఫరా చేస్తున్నామంటూ ఒప్పుకుంటూనే.. తెలంగాణపై అక్కసు వెళ్లగక్కిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్**

7

**డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందంటూ డీకే శివకుమార్ మాట్లాడగా..**

**రేవంత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని వక్రీకరిస్తూ అనువాదం..**

**సొంత పార్టీ నేతల నుంచి వెల్లువెత్తుతున్న విమర్శలు**

తాండూరు, పరిగి, చేవెళ్లలో చేపట్టిన కాంగ్రెస్ బస్సు యాత్ర ఆద్యంతం అవాస్తవాలు, వక్రీకరణలతో సాగింది. ఈ కార్యక్రమంలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మాట్లాడుతూ తాము హామీ ఇచ్చిన మేరకు విద్యుత్ సరఫరా చేయడంలేదంటూ ఒప్పుకుంటూనే.. తెలంగాణ పథకాలపై అక్కసు వెళ్లగక్కాడు. తమ రాష్ట్రంలో 5 గంటలు మాత్రమే కరెంట్ సరఫరా చేస్తున్నామని స్వయంగా ప్రకటించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందంటూ డీకే మాట్లాడితే అనువాదం చేసే వ్యక్తితో సీఎంగా రేవంత్ ప్రమాణం చేస్తారంటూ చెప్పించుకోవడాన్ని సొంత పార్టీ నేతలే విమర్శిస్తున్నారన్నారు. -వికారాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ)



తాండూరులో మాట్లాడుతున్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్